# Andhra Jyothi

## పోలీస్ ట్రాన్స్‌పోర్టులో డ్రైవర్, మెకానిక్ పోస్టులు

అమరావతి, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్‌లో డ్రైవర్, మెకానిక్ పోస్టుల భర్తీకి రాష్ట్ర స్థాయి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. పోస్టులు ఎన్నని ప్రకటించనప్పటికీ ఐటీఐ ఉత్తీర్ణత సాధించి ఇంటర్ మీడియట్‌కు సమానమైన విద్యార్హత ఉండి డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది. సెప్టెంబర్ 13 ఉదయం పది గంటల నుంచి మీసేవ కేంద్రాలలో ఎస్‌సీ, ఎస్‌టీ అభ్యర్థులు రూ. 150 చెల్లించి ఇతర అభ్యర్థులు రూ. 300 చెల్లించి దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. అక్టోబర్ 13 సాయంత్రం 5 గంటలలోపు ఎలాంటి తప్పులూ లేకుండా పూరించిన దరఖాస్తులు అప్‌లోడ్ చేయాలని రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ అతుల్ సింగ్ సూచించారు.